ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.12.11.2024 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రైతుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ఫార్మాసిటీ ప్రతిపాదనను విరమించుకోవాలని బీజేపీ ఎంపీ డీకే అరుణ కోరారు.
2. వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది.
3. రాష్ట్రంలో అమృత్ పథకం టెండర్ కుంభకోణంపై తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ కార్యానిర్వాహక అధ్యక్షుడు కె.టీ. రామారావు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు.
4. 2047 నాటికి అబివృద్ధి చెందిన దేశంగా రూపొందే లక్ష్యాన్ని సాధించేందుకు విద్య ఒకటే మార్గమని కేంద్ర విదా ాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.

------------------------------

**ఎంపీ..డీకే అరుణ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్ లగచర్ల ప్రాంత రైతుల మనోభావాలను దెబ్బతీయకుండా పంతాలకు పట్టింపులకు పోకుండా ఫార్మాసిటీ ప్రతిపాదనను విరమించుకోవాలని బీజేపీ ఎంపీ డీకే అరుణ కోరారు. ఈ రోజు

వికారాబాద్ లో ఎంపీ అరుణ, మరో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.  జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై దాడి చేయడం విచారకరమని, ఈ దాడిని ఖండిస్తున్నామని తెలిపారు. కాగా మరోవైపు వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, అదికారులపై దాడికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, మున్సిపల్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి పెన్ డౌన్ చేపట్టి నిరసన తెలిపారు. అదికారులపై దౌర్జన్యంగా వ్యవహరించిన తీరును ఖండించారు.

**(STRINGER)**

----------------------------------

**TGEJAC**

వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారులపై లగుచర్ల వద్ద నిన్న జరిగన దాడి ఘటనపై తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ డీజీపీ జితేందర్ కు ఫిర్యాదు చేసింది. దాడికి బాధ్యులైన వారిపై కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు దీనిపై ఎంతో ఆవేదన, ఆందోళన చెందుతున్నారని క్షేత్ర స్థాయిలో రైతులు ఇతర లబ్దిదారులను విధి నిర్వహణలో భాగంగా కలుసుకనే ఉద్యోగుల పరిస్థితి ఏమిటని జేఏసీ ఛైర్మన్ వి. లచ్చిరెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి వర్గం డీజీపీని ప్రశ్నించింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి నిఘా వేసి ఉంచాలని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్లకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.

**(PN)**

---------------------------------------

**KTR**

తెలంగాణలో అమృత్ పథకంలో జరిగిన టెండర్ కుంభకోణంపై చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే.టీ. రామారావు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై ఆరోపణలపై ప్రధానమంత్రి ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని ఆయన ఈరోజు ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ఆరోపించారు. అమృత్ టెండర్లలో అవినీతిపై తమ పార్టీ కేంద్ర ప్రభుత్వానికి తగిన ఆధారాలు సమర్పించిందని ఆయన తెలిపారు. రామారావు నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ ఎంపీలతో కూడిన ప్రతినిధి బృందం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను నిన్న ఢిల్లీలో కలిసి వినతి పత్రం అందజేసింది. దీనిపై విచారణ జరిపించి అమృత్ టెండర్లను రద్దు చేయాలని కోరింది. కేంద్రమంత్రి దీనిపై చర్యలు చేపడతానని తెలిపారని రామారావు తెలిపారు.

**(PN)**

-------------------------------

**విద్యుత్ శాఖ మంత్రుల సమావేశం**

దేశ రాజధాని ఢిల్లీలో ఈ రోజు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి అధ్యక్షతన, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల విద్యుత్ శాఖ మంత్రుల సమావేశం జరిగింది. ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అండ్ ఎక్స పో సెంటర్ లో నిర్వహించిన ఈ సమావేశంలో తెలంగాణ తరఫున ఉప ముఖ్య మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, దక్షిణ

తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషరఫ్ ఫరూఖి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క  కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ తో ప్రత్యేకంగా సమావేశమై విద్యుత్ సంబంధిత అంశాలను చర్చించారు.

**(DESK)**

**---------------------------------**

**దామోదర రాజ నర్సింహ**

నాసిరకం, నకిలీ మందులు తయారు చేసే వారిపై, వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా ఔషధ నియంత్రణ విభాగం అధికారులను ఆదేశించారు. ఔషధ పరిశ్రమలు, మెడికల్ షాపులు, ఫార్మసీలను విస్తృతంగా తనిఖీలు చేయాలని సూచించారు. ఔషధ నియంత్రణ రంగంలో రాష్ట్ర స్థాయి నిఘా విభాగాన్ని ఏర్పాటు చేయాలని కూడ ఈ రోజు సంగారెడ్డి జిల్లాలో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి కోరారు

**(పీటీసీ-సంగారెడ్డి)**

**-----------------------------**

**YADADRI**

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద యాదాద్రి రైల్వే స్టేషన్ ను 24 .50 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాయిగారిలో ఉన్న ఈ స్టేషన్ నుంచి యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం 6 కిలో మీటర్ల దూరంలో ఉంది. యాదాద్రి స్టేషన్ లో ఈ నిధులతో యాత్రికులకు ఇతర ప్రయాణికులకు మంచి వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పించనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలోతెలిపారు.

**(X)**

-----------------------

**CALL DROPPING**

కాల్ డ్రాప్స్ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ కృషి చేస్తోంది. ఇదివరకు సంవత్సరంలో నాలుగు సార్లు ఫోన్ కాల్స్ నాణ్యతపై పరిశీలిస్తుండగా ఇకపై ప్రతి నెల ఈ సమస్యపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమ్యూనికేషన్ల శాఖ తెలిపింది. టెలికాం కంపెనీలు ఇకపై నిబంధనలు తప్పకుండ పాటించేలాగా ఆ శాఖ పర్యవేక్షించనుంది. టెలికాం దుర్వినియోగ సమాచారాన్ని ఖచ్చితంగా తెలుసుకునేందుకు డిజిటల్ ఇంటిలిజెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేశారు.

**(NSD)**

------------------------------

**DIRECT TAX**

దేశ ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 12 లక్షల 10 వేల కోట్ల రూపాయలకు చేరుకుని మునుపటి సంవత్సరం కంటే 15.41 శాతం పెరిగాయి. రీఫండ్స్ కూడ 21.2 శాతం పెరిగాయి. గత సంవత్సరం కంటే 53 శాతం పెరిగి 2 లక్షల 91 వేల కోట్ల రూపాయల మేరకు చేరుకున్నట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి తెలిపింది.

**(NSD)**

---------------------------------

**PADAYATRA**

రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఒత్తిడి చేసేందుకు కోరుట్ల బీఆర్ఎస్ శాసన సభ్యుడు డాక్టర్ సంజయ్ కుమార్ పాదయాత్ర చేపట్టారు. ఈరోజు కోరుట్ల నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. సిద్దిపేట శాసన సభ్యుడు, మాజీమంత్రి హరీష్ రావు చెల్ గల్ లో యాత్రలో కలిసే అవకాశం ఉంది. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యం రైతులకు 500 రూపాయల బోనస్ హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని సంజయ్ కుమార్ ఆరోపించారు. రైతులే కాకుండ సమాజంలోని అన్ని వర్గాలు అసంతృప్తిగా ఉన్నాయని అన్నారు. బాల్కొండ శాసనసభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి కూడ యాత్రలో పాల్గొన్నారు.

**(PTC/JGT)**

---------------------------

**WORKSHOP**

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా రూపొందాలన్న లక్ష్యం చేరడానికి విద్య ఒక్కటే మార్గమని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ చెప్పారు. ఢిల్లీలో ఈ రోజు ఉన్నత, సాంకేతిక విద్యపై ఏర్పాటైన జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వ కార్యదర్శులు పాల్గొన్న ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. విద్యా రంగంలో మౌలిక వసతులు, నాయకత్వం, పాఠ్యాంశాలు, బహుళ విషయక పరిశోధన, పటిష్టమైన ప్రాంగణ జీవితం ఈ ఐదు అంశాలను మెరుగుపరచడం కీలకమని తెలిపారు. ఆయా రాష్ట్రాల్లో 2020 నూతన విద్యా విధానాన్ని పటిష్టంగా అమలు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని కార్యదర్శులను కోరారు. విద్యాశాఖ సహాయ మంత్రి సుకాంత మజుంధార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**(NSD)**

---------------------------

**NAARM**

హైదరాబాద్ సమీపంలోని రాజేంద్రనగర్ లో ఉన్న నార్మ్ లో వ్యవసాయ అంకుర పరిశ్రమల పటిష్టతపై ఒక జాతీయ సదస్సు ఏర్పాటైంది. ఈ సదస్సులో 200 మందికి పైగా రైతులు వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు, ప్రభుత్వ అధికారులు,

బ్యాంకర్లు, విద్యావేత్తలు పాల్గొన్నారు. స్టార్టప్ రంగంలో వాణిజ్య అవకాశాలు అనుసంధానం మొదలైన అంశాలపై చర్చలు సాగించారు.

**(PN)**

----------------------------

**EKTA PARV**

హైదరాబాద్ తిరుమలగిరిలో ఉన్న కేంద్రీయ విద్యాలయ నిర్వహిస్తున్న రాష్ట్రీయ ఎక్తా పర్వ్ లో దేశం వివిధ ప్రాంతాలకు చెందిన వందలాది మంది కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి నిన్న లాంఛనంగా ప్రారంభించిన ఈ ఉత్సవం మూడు రోజుల పాటు జరుగుతుంది. సికింద్రాబాద్ లోని పికెట్ కేంద్రీయ విద్యాలయ 11వ తరగతి విద్యార్థులు విశాల్, స్నికిత, ప్రణవి ఈ కార్యక్రమంపై తమ స్పందనను ఆకాశవాణితో పంచుకున్నారు.

**---------------BYTE--------------**

**(MSL)**

------------------------------------

**KTR:** Bharat Rashtra Samiti (BRS) Working President K T Rama Rao (KTR) urged Prime minister Narendra Modi to take action in AMRUT Scheme Tender Scandal in Telangana State. In a press conference in New Delhi today, Rama Rao stated that despite ongoing allegations, Narendar Modi has not taken any measures to curb the Congress government's corruption in Telangana. He demanded Prime Minister Modi take immediate steps to address the corruption allegations in the Amrut tenders as his party has submitted substantial proofs to the Union government. At delegation led by the Taraka Rama Rao and BRS party MPs met the urban development minister Manohal Lal Khatter in Delhi yesterday and submitted a representation for conducting an enquiry and the cancellation of AMRUT tenders. Union Minister Manoharlal Khattar has assured to take action on the alleged corruption in the AMRUT tenders, he said. PN 12

**YADADRI:** The Yadadri railway station also called as Raigir station is set to be transformed into a world-class station under Amrit Bharat Station scheme with the allocation of 24.5 crore rupees by the Central government. Sri Lakshmi Narasimha Swamy Vari Devasthanam at Yadagirigutta is just six kms from Yadadri railway station. Union Coal Minister Kishan Reddy in a tweet posted today said with the allocation the Union government is enhancing Yadadri station to offer top-quality amenities and upgraded facilities for passengers and devotees alike. X 7

**CALL DROPPING** : Union Ministry of Communication is working on Call dropping problems faced by the consumers. As per sources, the Ministry is monitoring Quality of Service every month instead of four times in a year. Sources also stated that Government is trying to make latency parameters strictly compliant with international levels. The companies not following parameters will be subjected to financial disincentives. To tackle problems of Telemarketing calls, a Digital Intelligence Unit has been formed to track real time information of Telecom Misuse. NSD 8

**WORKSHOP**: Union Education Minister Dharmendra Pradhan today said that education is the only way to attain the goal of becoming a developed nation by

2047. Addressing the National Workshop on Higher and Technical Education with Secretaries of States and Union Territories in New Delhi, the Minister emphasised on improvement of five key aspects of the education sector including infrastructure, leadership, curriculum, multi-disciplinary research and vibrant campus life. Pradhan urged representatives of States and Union Territories to take necessary steps in implementing National Education Policy 2020 in their States. Union Minister of State for Education Sukanta Majumdar said the National Education Policy 2020 is not only a policy but a roadmap to make India a global knowledge superpower. NSD 11

**DIRECT TAX:** The country's net Direct Tax collection has witnessed 15.41 per cent growth in this financial year so far reaching to over 12 lakh 10 thousand crore rupees. According to the Central Board of Direct Taxes (CBDT), gross direct tax collection before adjusting for refunds grew 21.2 per cent to over 15 lakh crore rupees during the period of the 1st of April to the 10th of November this year. Refunds of two lakh 91 thousand crore rupees were issued during this period, marking a 53 per cent increase over the same period last year. NSD 7

**PADAYATRA;** Bharat Rashtra Samiti (BRS) Korutla MLA Dr Sanjay Kumar initiated a padayatra in the Jagtial district to mount pressure on the government over its unfulfilled promises to farmers. The padayatra began from Korutla town today and is expected to be joined by Siddipet MLA and former health minister Harish Rao at Chelgal. Kumar alleged that the government failed to waive crop loans and provide Rythu Bharosa and bonus of rupees 500 to paddy farmers. The BRS MLA further said that not only farmers, but all sections of the society, were unhappy with the Congress government. Balakonda MLA, Vemula Prashant Reddyalso joined the Padayatra. He claimed padayatra is being carried out to raise issues faced by the farmers in Telangana. PTC/JGT 100

**NAARM:** The National Conference on “Building Sustainable Agricultural Start-ups in India” was inaugurated today at NAARM campus at Rajendranagar mandal in Hyderabad. The conference provided a prime platform to connect with over

200+ FPOs/ farmers, agriculture experts and scientists, government officials, bankers, academicians and other influential players within the start-up ecosystem, fostering potential business opportunities, networking and valuable insights into the product offerings of the key stakeholders of the start-up ecosystem. PN 7

**EKTA PARV:** Hundreds of students of Kendriya Vidyalayas from different parts of the country are enthusiastically taking part in the Rashtriya Ekta Parv, being held at Kendriya Vidayalaya Tirumalgiri in Hyderabad. Union Coal Mines Minister G Kishan Reddy has formally launched the three-day event yesterday. The Kendriya Vidyalaya Picket is hosting Kala Utsav as part of the Rashtriya Ekta Parv. 11th class students, Vishal, Snikita and Pranavi shared their feelings about the ongoing Rashtriya Ekta Parv activities. **(Soundbytes- Vishal, Snikita and Pranavi for Telugu)** (Soundbytes- Sakshi Yadav and Avika Dwivedi for Urdu)

----------MSL 8

**POWER MEETING:** A high-level meeting of State and Union Territory Power Department Ministers was held today under the chairmanship of the Union Minister for Electricity Manohar Lal in New Delhi. Deputy Chief Minister and Power Minister Mallu Bhatti Vikramarka, Principal Secretary Sandeep Kumar Sultania, and Southern Telangana Electricity Distribution Company Chairman and Managing Director Musharraf Farooqui, attended the session. During the meeting, Deputy Chief Minister Vikramarka addressed key electricity and power distribution issues relevant to Telangana with Union Minister Manohar Lal. The meeting provided an opportunity for states and union territories to share their priorities and challenges in the power sector, a statement said. PN 10

**TGEJAC:** Members of Telangana Employees Joint Action Committee (TGEJAC) met Director-General of Police Jitender in Hyderabad today and urged to initiate necessary action against those who attacked Vikarabad Collector Prateek Jain and other officials at Lagcherla village in the district yesterday. A delegation led by

Committee Chairman V Lachi Reddy met the DGP and submitted a complaint in this regard. Lachi reddy said all the government employees were psychologically upset and agitated with that incident and questioned what would be the fate of other departmental officials who directly interacte with farmers and other beneficiaries at field level. The allegation requested the DGP to issue necessary instructions to all Superintendents of Police (SPs) in the State to keep vigil on the situation in such cases and to prevent such incidents in future. PN 11

**HEADLINES**

1. Bharat Rashtra Samiti (BRS) Working President urges Prime minister to take action in AMRUT Scheme Tender Scandal in Telangana State.
2. Members of Telangana Employees Joint Action Committee (TGEJAC) urged DGP to initiate necessary action against those who attacked Vikarabad Collector Prateek Jain and other officials in the district yesterday.
3. Union Education Minister Dharmendra Pradhan says education is the only way to attain the goal of becoming a developed nation by 2047.
4. The country's net Direct Tax collection has witnessed 15.41 per cent growth in this financial year so far reaching to over 12 lakh 10 thousand crore rupees.



**ORDER**

KTR – TGEJAC – WORKSHOP – CALL DROPPING – YADADRI -

**BREAK**

POWER MEET– ACCIDENT – EKTA PARV – DIRECT TAX- SPARSH - PADYATRA NALGONDA - NAARM – OTHER ITEMS IF ANY....